ఫొటోగ్రఫీ ముగింపు వేడుకల్లో ఎస్‌పి

ఎస్పి చేతుల మీదుగా సత్కారం, జ్ఞాపికలు అందుకుంటున్న ఫొటో గ్రాఫర్లు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో శాంతి భద్రతలను కాపాడడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతులను అనుసరిస్తున్నామని తిరుపతి జిల్లా ఎస్‌పి ఎల్ సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో 185వ ప్రపంచ ఫొటోగ్రఫీ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఫొటో ప్రదర్శనను తిలకించి మాట్లాడారు. జర్నలిస్టుల పాత్ర సమాజంలో ఎంతో కీలకమని, ఫొటోగ్రఫీ వృత్తి నైపుణ్యతను నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఒత్తిడితో కూడుకున్న విధి అయినా ఎక్కడా అలసట లేకుండా తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ బాహ్య ప్రపంచానికి సంఘటన భావాలను ఫొటోల ద్వారా అందిస్తున్నారని ఫొటోగ్రాఫర్ల శ్రమను కొని యాడారు. ఔత్సాహికులు శ్రమించే జర్నలిస్టులకు వృత్తిపరంగా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఫొటో జర్నలిస్టులను సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశిపాటి గిరిబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు కె రాధాకృష్ణ, కార్యదర్శి రామపురం లావణ్య కుమార్, కోశాధికారి శివయ్య, ఎలక్ట్రానిక్ మీడియా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆర్ మురళీకృష్ణ, ఫొటో జర్నలిస్టులు సిహెచ్ కేవీ.పూర్ణచంద్ర కుమార్, గోపాలకృష్ణ, భాస్కర్, ప్రసాద్, మోహన్ కృష్ణ, శ్రీనివాస్ ప్రసాద్, రాధాకృష్ణ, పీటర్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో రోగాల నివారణ: కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా పలు రోగాలను నివారించవచ్చని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వైద్యాధికారులతో కలిసి ప్రపంచ దోమల నివారణ దినోత్సవం బ్యానర్‌ను కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి జ్వరాలు వ్యాపిస్తాయని పరిసరాల పరిశుభ్రతతో రోగాలను నివారించవచ్చని పేర్కొన్నారు. మలేరియా కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, పట్టణ ప్రాంతాలలో మలేరియా ఎక్కువగా సంభవిస్తోందన్నారు. ప్రభుత్వం ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా దోమలను నివారించేందుకు చర్యలు చేపట్టిందని, ప్రజలకు వాటి గురించి అవగాహన కల్పించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రత, డ్రైడే డ్రైడే నిర్వహించడం, ఇళ్లలోని బ్రెడ్లెట్, ఫ్రిడ్జ్ లో, కూలర్ వంటి వాటిలో నీటిని నిల్వ ఉంచకుండా, ఇంటి బయట కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా మునిసిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా వృద్ధి చెందుతుందని, దీనిపై అప్రమత్తంగా అధికారులను ఆదేశించారు. జ్వరం రెండు మూడు రోజులు కంటే ఎక్కువగా వుంటే నిర్లక్ష్యం చేయకుండా, రక్త పరీక్షలు చేయించుకుని వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. మలేరియా డే, ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్‌లో అవేరెనెస్ కార్యక్రమం చేపట్టామన్నారు. కలుషిత నీరు, కలుషిత ఆహారం ద్వారా వాంతులు విరోచనాలతో అతిసార ప్రబలుతుందని ప్రజలు వేడి చేసిన నీటిని తాగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత అలవరుచుకుంటే డయేరియా ను అరికట్టవచ్చన్నారు. అనకాపల్లి ఘటన నేపథ్యంలో మరోసారి అన్ని సంక్షేమ వసతి గృహాలను, గురుకుల పాఠశాల లను, బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసి అనుమతి లేని కేంద్రాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీహరి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సంధ్యా రాణి, వైద్యాధికారులు ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణ దినోత్సవ బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

వైద్యుల పోరాటానికి కదిలిన విద్యార్థి లోకం

- మహిళలకు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలి
- ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో వినూత్న నిరసన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: జూనియర్ డాక్టర్లపై హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా, మహిళ లకు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించా లని కోరుతూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు వినూత్న రీతిలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. దేశంలో పది రోజుల నుంచి పెద్ద ఎత్తున మహిళా రక్షణ కోసం విద్యార్థులు, యువత రోడ్లపై వచ్చి నినదిస్తున్న నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ సైతం అన్ని విశ్వవిద్యా లయాలలో, కళాశాల లో పెద్ద ఎత్తున ఈ ఉద్యమంలో విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఆరు వందల మంది విద్యార్థులతో కళ్లకు రిబ్బన్లు కట్టుకొని 'న్యాయం కోసం మేము సైతం..' అంటూ కళాశాల నుంచి అన్నారావు సర్కిల్, ఇస్కాన్ టెంపుల్ పైగా ర్యాలీ నిర్వహించి రుయాస్పత్రి జూనియర్ డాక్టర్ల పోరాటానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ మెడికల్ విద్యార్థుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ఇస్తోందన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి మాట్లాడుతూ అత్యాచారాలు రోజు రోజుకీ పెరుగుతున్నా యని, కానీ శిక్షలు పెరగడం లేదని, చట్టాలు - చట్టాలు గా మార్చు కొని విచ్చలవిడిగా మద్యం, డ్రగ్స్ మత్తులో యువత అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడుతున్నారన్నారు. తక్షణమే మద్యం, డ్రగ్స్‌ను నిరోధించి విద్యార్థి, యువత జీవితాలు కాపాడాలని కోరారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర మాట్లాడుతూ యువత దేశాన్ని నిర్మించే శక్తులుగా కాకుండా నేడు చెడు వ్యసానాలకు గురయి ఇలా అఘాయి త్యాలకి పాల్పడటం దుర్మార్గమని, అత్యా చారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి తక్షణమే పార్లమెంట్‌లో మహిళ భద్రత, వైద్య సిబ్బంది భద్రతపై చర్చించి పటిష్ఠ భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు జయంతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తేజ, జిల్లా నాయకులు రవీంద్ర, గణేష్ నాయకులు హర్షద్, లోకేష్, రవి, హరీష్, పాలిటెక్నిక్ కళాశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రతి బుధవారం నిర్వహించే 'విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో తిరుపతి పరిధిలోని విద్యుత్ వినియోగదారులు పాల్గొని విద్యుత్ సమస్యలు పరిష్కారించుకోవాలని తిరుపతి పట్టణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వాసుదేవరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నెల 21న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కింది కార్యాలయంలో వినియోగదారుల నుండి వినతులు స్వీకరిస్తామని తెలిపారు. సబ్ డివిజన్ – 1 కార్యాలయం, టీటీడీ ఏడి బిల్డింగ్, కెటీ రోడ్డు, బాలాజీ కాలనీ, తిరుపతి నార్త్, తిరుపతి వెస్ట్, రాజీవ్ నగర్ సెక్షన్‌లలో స్వీకరిస్తామన్నారు. సబ్ డివిజన్ – 2 కార్యాలయం, శ్రీనివాసం, తిరుపతి ఈస్ట్, కొర్లగుంట, దామినేడు, మాధవ నగర్, మంగళం రూరల్ ప్రాంతాల్లో స్వీకరిస్తామని తెలిపారు. సబ్ డివిజన్ – 3 టౌన్ డివిజన్ కార్యాలయం, తిరుచానూరు, తిరుపతి సౌత్, అవిలాల, ఆపరేషన్ సెక్షన్ కార్యాలయాల్లో వినతులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

30న పారా మెడికల్ కోర్సులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : గత నెలలో పారా మెడికల్ కోర్సులకు అప్లై చేసుకున్న వారికి ఈనెల 30వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఎస్‌వి వైద్య కళాశాల, సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెలక్షన్ కమిషన్ ప్రచురించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇతర నిబంధన ప్రకారం సీట్లు భర్తీ చేస్తామని తెలిపారు. కౌన్సెలింగ్ కు హాజరయ్యే దరఖాస్తుదారులందరూ ఎంపిక కమిటీ ముందు వారి ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో హాజరు కావాలని తెలిపారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, పదవ తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, ఇంటర్ బదిలీ సర్టిఫికెట్, ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ, కండక్ట్ సర్టిఫికేట్స్, విద్యార్థి ఆధార్ కార్డు, (తాజా), పాస్‌పోర్టు సైజు రెండు కలర్ ఫొటోలు, పిహెచ్, విహెచ్, సర్టిఫికెట్ వికలాంగుల రిజర్వేషన్ క్లెయిమ్ చేసే అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలు తీసుకుని రావాలని సూచించారు. ట్యూషన్ ఫీజు రూపాయలు రూ.ఆరువేలు (ఒక్క సంవత్స రానికి) రూ.ఐదు వందలు అడ్మిషన్ ఫీజు, రిఫాండబుల్ కాషన్ డిపాజిట్ కింద వెయ్యి రూపాయలు, పారామెడికల్ బోర్డు అడ్మిషన్ ఫీజు రూ.200 మొత్తం రూ.7,700 లు చెల్లించా లన్నారు. ఇది ఈ కళాశాల సీటు కేటాయింపు సమయంలో మాత్రమే చెల్లించాలన్నారు.

సదస్సులో పాల్గొన్న తెలుగు సాహితీ వేత్తలు

మాలతీచందూర్ రచనలతో సమాజంలో మార్పు

సదస్సులో పలువురి వక్తల ఉద్ఘాటన

ప్రజాశక్తి - క్యాంపస్ : మాలతీ చందూర్ రచనలు సమాజంలో మార్పులు తీసుకొచ్చా యని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం తెలుగు అధ్యయ న శాఖలో డాక్టరు మాలతీ చందూర్ స్మారక ధర్మనిధి సదస్సు సావేరి సెమినార్ హాలులో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు తెలుగు శాఖాధ్యక్షులు, పూర్వ ఉపాధ్యక్షులు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ 1960–80 ల మధ్య స్త్రీల రచనలు ఎక్కువగా వచ్చాయి. ఆ కాలంలోనే మాలతీ చందూర్ స్త్రీలను, సమాజాన్ని, చైతన్యవంతంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారన్నారు. స్త్రీ ఎంత ఉన్నతంగా ఉంటుందో ఉండాలో చెబుతూనే కొన్ని పరాజితమైన స్త్రీ పాత్రలను కూడా మాలతీ చందూర్ చిత్రించారన్నారు. 2017 లో ప్రారంభమైన ఈ సదస్సు నిర్విరామంగా జరుగుతూ ఉందని, మాలతీ చందూర్ ట్రస్ట్ 8 లక్షల రూపాయలు ధర్మనిధిని తెలుగుశాఖకు అందించారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి, మహిళా విశ్వ విద్యాలయం ఎస్ఎస్–ఎస్‌హెచ్, ఎమ్ డీన్ ఆచార్య సి వాణి, మిసిని మాసపత్రిక సంపాదకులు అశ్వినీకుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అతిథులను, ఉపన్యాసకులను సత్కరించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో "మాలతీ చందూర్ నవలలు –మహిళా చైతన్యం' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన పరిశోధక విద్యార్థినులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు బి.లక్ష్మీప్రియ, డి యువశ్రీ, ఆచార్యులు, సాహితీ ప్రియులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

డిఎస్‌పి వేంకటాద్రికి సత్కారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రేణిగుంట డీఎస్పీగా కొత్తగా నియమితులైన వెంకటాద్రిని పలువురు ఘనంగా సత్కరించారు. నూతన డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న ఆయన్ని కడప జిల్లాకు చెందిన కె రాజరత్నం ఐజగ్, అనంతపూర్ జిల్లాకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ కే .శంకరయ్య, బెంగళూరులోని ప్రముఖ బిల్డర్ ఎస్ రవీంద్రారెడ్డి, తిరుపతి జిల్లా నర్సింగ్ కాలేజీల అధ్యక్షులు వై ప్రవీణ్ తదితరులు కలిసి డిఎస్పిని దుశాలవతో సత్కరించారు. ఆయన గతంలో పని చేసిన ప్రదేశాలలో చేసిన సేవలను కొనియాడారు. డిఎస్పి వెంకటాద్రి స్పందిస్తూ నిజంగా గతంలో పనిచేసిన ప్రదేశాలలోని ప్రముఖులు గుర్తుపెట్టుకుని, తిరిగి ఇక్కడికి వచ్చి అభినందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం నియమించిన ప్రదేశంలో శాంతి భద్రతలు కాపాడుతానని మరింత, బాధ్యతతో పని చేస్తానని అన్నారు. అనంతరం పలువురు ఆయనని అభినందించారు.

బాల్య వివాహాలను అరికట్టండి : ఏఎస్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్ : బాల్య వివాహాలను తల్లిదండ్రులు అరికట్టాలని ఏఎస్ఐ గిరిజ పేర్కొన్నారు. స్థానిక పద్మావతి మహిళా యూనివర్సిటీలో తల్లిదండ్రులు, విద్యార్థులతో నిర్వహించిన కౌన్సెలింగ్ లో ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి, తండ్రి తమ పిల్లలను బాగా చదివించి వారిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతనే ఆడపిల్లలకు వివాహం జరిపించాలని అలా కాకుండా బాల్యవివాహాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఎలా మెలుగుతున్నారు సెల్ ఫోన్లలో ఏమేమి వెబ్ సైట్లు చూస్తున్నారో పరిశీలించాలన్నారు. ప్రతి రోజు పిల్లలతో కొంత సమయం గడపాలన్నారు. చాలాచోట్ల ఆడపిల్లలను బెదిరించి వారిని లైంగికంగా వేధిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రులు ఆ జాగ్రత్త వహించాలని ఆ పిల్లలను ఎక్కడ కానీ పనులలో పెట్టకూడదన్నారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులు బాగా చదువుకొని ఉన్నత రంగాల్లో రాణించాలన్నారు.

తాగునీటికి రాజకీయ గ్రహణం..!

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ప్రజాశక్తి - ఓజిలి: తాగునీటికి రాజకీయ గ్రహణం పట్టింది. రాజకీయ పార్టీల విభేదాల కారణంగా గత 20 రోజులుగా తాగునీరు లేక పజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఈ సంఘటన ఏ అటవీ ప్రాంతమో లేక మారుమూల గ్రామంలో కాదు.. మండల కేంద్రంలో దుస్థితి నెలకొంది. తాగునీటి సమస్యపై అధికారులను కూడా లెక్కచేయకుండా పైప్ లైన్ మరమ్మతులు నిర్వహించారు. దీంతో అధికార , ప్రతిపక్ష పార్టీలు విమర్శలకు దిగి వారి బల ప్రదర్శనలతో తాగు నీరు అందించకపోవడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. మండల కేంద్రంలోని గ్రామ వీధులకు మంచినీరు అందించే పైప్ లైన్ మరమ్మతులకు గురైంది. పైపులను మరమ్మతులు నిర్వహించి యథాస్థానంలో ఏర్పాటు చేయకుండా ఆర్‌అండ్‌బి రహదారికి ఆనుకొని నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయడంలో వివాదానికి దారి తీసింది. పైప్‌లైన్‌కు మరమ్మతులు నిర్వహించి యథా స్థానంలో ఏర్పాటు చేయాలని అధికార పార్టీ నాయకులు పట్టు పట్టగా యథా స్థానంలో కొనసాగించడం సాధ్యం కాదని మొండికేయడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. తాగునీటి కోసం ప్రజలు చేతి బోర్ల వద్దకు బారులు తీరాల్సిన పరిస్థితులు నెలకున్నాయి. గత 20 రోజులుగా తాగునీటి సౌకర్యం కల్పించక పోవడంతో విసుగు చెందిన మహిళలు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్దకు చేరుకొని ఖాళీ బిందెలతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఓట్ల కోసం వచ్చినప్పుడు 'అమ్మలారా.. అక్క లారా.. అని ఓట్లు దండు కుంటారు.. కానీ మా సమస్య తీర్చరా?' అంటూ మండి పడ్డారు. దీనిపై ఎంపీడీవో వి రజినీకాంత్ స్పందించి రెండు రోజుల్లో తాగునీటి పైపులైను మరమ్మతులు నిర్వహించి తాగు నీరు సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళ లు ఆందోళన విరమించారు.

ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

శ్రీసిటీలో వినూత్న 'స్కోర్' పోర్టల్ ప్రారంభం

ప్రజాశక్తి -సత్యవేడు: సుస్థిర అభివృద్ధి చర్యల్లో భాగంగా శ్రీసిటీ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ స్కోర్–శ్రీసిటీ ఆన్‌లైన్ రిసోర్స్ ఎక్స్ఛేంజ్) వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలో పరస్పర సహకార ఆర్థిక విధానాలను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. మంగళవారం నిర్వహించిన వర్చువల్ లాంచ్ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల పర్యావరణ నిర్వాహకులు, సీనియర్ సప్లై చైన్ ఎగ్జిక్యూటివ్‌లు హాజరయ్యారు. అమెరికాలోని మిచిగాన్ యూనివర్సిటీకి చెందిన సస్టైనబిలిటీ నిపుణులు డాక్టర్ సుధాకర్ జి.రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా, శ్రీసిటీ ప్రసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీసిటీ జనరల్ మేనేజర్ (పర్యావరణం) డా. పి.వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 'స్కోర్' అనేది వనరుల భాగస్వామ్యం కోసం ఆన్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుందని, సమాచార మార్పిడికి, పర్యావరణం, ఆర్థిక ప్రభావిత విషయ విశ్లేషణకు సహకారం అందిస్తుందని వివరించారు. మిచిగాన్ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ వ్యర్థాలను తగ్గించడం, ఇతర అక్కడ అమలు చేస్తున్న సుస్థిర కార్యక్రమాలు, కార్యాచరణ పథకాలపై డాక్టర్ సుధాకర్ రెడ్డి క్లుప్తంగా ప్రసంగించారు. అత్యంత ఉపయోగకరమైన పోర్టల్‌ను ప్రారంభించ డంలో శ్రీసిటీ చొరవను ఆయన అభినందించారు. శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పోర్టల్ ప్రాముఖ్యతను ప్రస్తావించారు. స్కోర్ పోర్టల్ ద్వారా ఉదహరించిన శ్రీసిటీ జీరో–వేస్ట్ కార్యక్రమాలు, సుస్థిర చర్యల పట్ల తమ నిబద్ధతను తెలపడంతో పాటు ఇతర పారిశ్రామిక వాడలకు ఒక మోడల్ గా నిలుస్తాయన్నారు. శ్రీసిటీ జీరో–వేస్ట్ ప్రణాళికలో కీలకమైన వ్యర్థాలు, ఉపయోగించని అదనపు పదార్థాల జాబితా తయారీ, మార్పిడికి సమాచార నెట్‌వర్క్‌గా స్కోర్ పోర్టల్ పనిచేస్తుందన్నారు. దీని ద్వారా అనేక కంపెనీలు ఎదుర్కొంటున్న మిగులు పదార్థాల సేకరణ సవాలును పరిష్కరించడంతో పాటు, పరిశ్రమల్లో రెడ్యూస్, రీయూస్, రీసైకిల్‌ను సులభతరం చేస్తుందన్నారు.

చేపల మార్కెట్‌ను మార్చండి..

కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: లీలామహల్ రోడ్డులోని ఏర్పాటుచేసిన తాత్కలిక చేపల మార్కెట్ కారణంగా దుర్వాసన వస్తోందని వెంటనే మార్చాలని కోరుతూ స్థానికులు శంకర్ కాలనీ, స్కావెంజర్ కాలనీ, యానాది కాలనీ, మధురానగర్ నివాసులు కమిషనర్ ఎన్ మౌర్యకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ చేపల మార్కెట్ వల్ల స్థానికులకు చాలా దుర్వాసనతో పాటు వివిధ రకాల దోమల కాటుకు గురై అనారోగ్యం పాలవుతున్నామనీ, ఎలుకలు, తదితరాల వల్ల డ్రైనేజ్ పైపు లైను, వాటర్ పైపులైను దెబ్బతింటున్నాయన్నారు. నీరు కలుషిత మవుతోందని అనారోగ్యం పాలవుతున్నామన్నారు. వెంటనే చేపల మార్కెట్ ను తరలించాలని కోరారు. కమిషనర్ స్పందించి హెల్త్ ఆఫీసర్ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఫిషనరీ జిల్లా అధికారి చేపల మార్కెట్ ను సందర్శించి అక్కడ సమస్యలను గుర్తించి ప్రస్తుతం వున్న చేపల మార్కెట్ వెనక భాగంలో వున్న పాత సచివాలయంలోకి తరలించాలని గత నెల 31వ తేదీ అధికారులను ఆదేశించారన్నారు. కాని ఇంత వరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. దీనిపై స్థానికులు ఆ సంస్థ అధికారులను ప్రశ్నించగా తమకు సంబంధంలేదని రకరకాల సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నా రన్నారు. సమస్యను పరిష్కరించకుంటే స్థానికులు ధర్నా చేపడుతామని, అమరావతిలో ప్రజాదర్బార్ సందర్భంగా ముఖ్యమంత్రి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

పరిశ్రమలు 4-పీ నమూనాతో ముందుకెళ్లాలి

కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సామాజిక సేవా అభివృద్ధి కార్యాక్రమాల్లో భాగంగా పరిశ్రమలు 4–పీ నమూనాతో ముందుకెళ్లాలని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సూచించారు. స్థానిక ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం నిర్వహించిన వాలిడిక్టోరియస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన ఉచిత టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ లిట్రసీ విభాగాల్లో శిక్షణ పూర్తి చేసుకుని విజేతలైన మహిళలు, విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు సమీప ప్రాంతాల్లోని యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంచే ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించారు. పబ్లిక్, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి నూతన పాలసీ స్పీడ్ డూయింగ్ బిజినెస్ ప్రశంసనీయమన్నారు. పరిశ్రమల పరిసర ప్రాంతాల్లోని పల్లెలు అభివృద్ధి చెందితేనే ఆ పరిశ్రమలు అసలైన అభివృద్ధి సాధించినట్లని తెలిపారు. ప్రభుత్వ ఒడంబడిక ప్రకారం పరిశ్రమలన్నీ సిఎస్ఆర్ నిధులతో కచ్చితంగా అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లోని డ్రాప్ అవుట్ విద్యార్థు లను గుర్తించి వారికి వృత్తి శిక్షణ నైపుణ్యతనిచ్చి ఉపాధి అవకాశాలు కల్పించా లని సూచించారు. తద్వారా జీవనోపాధి అవకాశాలు పెంపొందిస్తూ గ్రామాలు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. విదేశాల్లోనూ ప్రస్తుతం పదో తరగతి పైన చదివిన విద్యార్థుల్లో సామర్థ్యాలను గుర్తించి తగిన విధంగా నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తున్నారనీ, ఆ దిశగా మనం కూడా నడవాల్సిన అవసరాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. గోశాలకు, సోషల్ ఫారెస్ట్ అభివృద్ధి కోసం అవసరమైన బంజరు భూములను పరిశ్రమకు రెవెన్యూ అధికారులు అందజేయాలని ఆర్డిఓ రవి శంకర్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీ సురేష్ ఖండేల్‌వాల్, ప్రతినిధులు దొరై రాజ్, పీఆర్వో అభిషేకం పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీలలో సునీల్‌కు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - సత్యవేడు: దక్షిణ భారత బాడీ బిల్డింగ్ పోటీలలో తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కొల్లడం గ్రామానికి చెందిన ఎంపిటిసి సెల్వి రమణ కుమారుడు సునీల్ ప్రథమ స్థానంలో నిలిచారు. తమిళనాడు కవర్పేట ఎంజె కళ్యాణ మండపంలో ఆగస్టు 18వ తేదీ నిర్వహించిన దక్షిణ భారత బాడీ బిల్డింగ్ పోటీలలో చెన్నై, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పాండిచ్చేరి తదితర రాష్ట్రాల నుంచి 40 మంది బాడీ బిల్డర్స్ పాల్గొన్నారని నిర్వాహకులు చెప్పారు. భారత్ క్లాస్కె సౌత్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన పోటీలు రాత్రి 10 గంటలకు కొనసాగింది. ఈ నేపథ్యంలో తమిళనాడు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న సునీల్ బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానంలో విజేతగా నిలిచారు. ఈ క్రమంలో విజేత సునీల్ కు దక్షిణ భారత బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వాహకులు బహుమతిని, సర్టిఫికెట్‌ను అందించారు. బాడీ బిల్డింగ్ పోటీలను సత్యవేడు, వరదయపాలెం మండలాల నుండి 30 మందికి పైగా కవర్‌పేటకు వెళ్లి తిలకించారు. బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రథమ స్థానంలో విజేత నిలిచిన సునీల్‌ను ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పరమశివం అభినందించి ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు.

దౌర్జన్యానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

తహశీల్దారుకు గిరిజనుల వినతి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలంలో గిరిజనులపై ఇటుక బట్టీ యజమాని గత శుక్రవారం దౌర్జన్యానికి పాల్పడిన సంగతి విదితమే. దౌర్జన్యానికి పాల్ప డిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు మండల నాయకులు ముకుంద ఆధ్వర్యంలో బాధిత గిరిజనులు మంగళవారం నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ముకుంద విలేకరులతో మాట్లాడుతూ పెళ్లకూరు మండలంలోని కానూరు రాజుపాలెం గిరిజన కాలనీలో దినసరి కూలీలుగా పని చేస్తున్న తిరుమల శెట్టి మస్తానయ్య, అతని అల్లుడు సుబ్బయ్య రెండు కుటుంబాల వారు పెళ్లకూరు మండలంలోని సరసనంబేడు రాజుపాలెం వద్ద ఇటుక బట్టీల వద్ద వెయ్యి రాయికి 800 రూపాయలు ఒప్పందంతో ఇటుక బట్టి ఓనర్ మళ్లీ రాజా వద్ద పని చేస్తున్నాడన్నారు. ఒప్పందం ప్రకారం రోజూ వారికి సక్రమంగా డబ్బులు ఇవ్వకపోవడంతో జీవనోపాధి జరగక వర్షాల కారణంగా వారి స్వగ్రామానికి వెళ్లారని, ఈ క్రమంలో రాజా గత శుక్రవారం 11 గంటల సమయంలో తిరుమల శెట్టి మస్తానయ్య, అతని అల్లుడు సుబ్బయ్యను వెంటనే డబ్బులు కట్టమని డిమాండ్ చేస్తూ మరికొంత మందితో రెండు బైకులుపై వెళ్లి విచక్షణారహితంగా కొట్టారని, అంతటితో ఆగని రాజా అదే రోజు సాయంత్రం 7 గంటల సమయంలో తిరుమల చెట్టి కుమారుడు శ్రీనివాసులును నిర్బంధంగా కొట్టి బైకుపై తీసుకెళ్లి ఒక ఇంట్లో నిర్బంధించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన రిపోర్టుతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అతడిని వెతికి కట్టి పడేసిన వ్యక్తికి విముక్తి కలిగించారు. అంతటితో ఆగని రాజా ఉదయం మళ్లీ తిరుమల శెట్టి మస్తానయ్య ఇంటికి వెళ్లి మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించి హింసకు పాల్పడడంతో దిక్కుతోచక మళ్లీ పోలీసును ఆశ్రయించగా ఎస్ఐ శ్రీకాంత్ వారిపై కేసు నమోదు చేశారన్నారు. ఈ విషయమై గిరిజన కుటుంబంతో కలిసి ముకుంద, స్థానిక నాయకులు తహశీల్దారుకు వినతిపత్రం అందించి, విచారించి గిరిజనులపై దౌర్జన్యానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.



సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనులు

సదుపాయాలు మెరుగుపడాలి

వ్యాసాశ్రమ తనిఖీలో కలెక్టర్ ఆదేశం

వంట గదిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని వ్యాసాశ్రమంలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు మెరుగుపరచాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆశ్రమ సిబ్బందిని ఆదేశించారు. ఏర్పేడు వ్యాసాశ్రమాన్ని కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు తరగతి నుండి డిగ్రీ వరకు నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల భోజనాలను, కిచెన్, వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం నాణ్యతగా ఉండాలని, పిల్లలకు రక్షిత మంచినీరు అందించాలని ఆశ్రమ నిర్వాహకులను ఆదేశించారు. నిర్వాహకులు మాట్లాడుతూ అందులో 400 మంది విద్యార్థులకు మంచి విద్య అందిస్తున్నామని తెలిపారు. ఇందుకు కలెక్టర్ మంచి విద్యను కొనసాగించాలని తెలుపుతూ ఆశ్రమంలో కిచెన్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫ్లోరింగ్ మెరుగు పరచాలని, పిల్లలకు రక్షిత మంచినీరు అందించేలా ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ ఉండేలా, పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పిల్లలకు ఆరోగ్యం ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఒక ఏఎన్ఎం ఏర్పాటు చేసుకోవాలని మళ్లీ 45 రోజుల్లో తనిఖీ చేస్తామని, అప్పటికి మార్పు రావాలని కలెక్టర్ ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు. రెగ్యులర్‌గా తనిఖీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్‌డీవో రవి శంకర్ రెడ్డి, ఏర్పేడు తహశీల్దార్ ఎం భార్గవి, అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: ఏర్పేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్య బృందం కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పేడు బాలుర వసతి గృహాన్ని ఆరోగ్య వైద్యాధికారిణి డాక్టర్ గిరిజ ప్రకాశం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తన సిబ్బందితో కలిసి వసతి గృహంలోని, వంటగది, స్నానాల గదులు, మరుగుదొడ్లు, నీరు నిలువ తొట్టిని, ఆహార దినుసులు, మెను పట్టికను, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాగడానికి కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి వల్లా వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ సుబ్బరాయుడు, ఆశా వర్కర్ గీతా, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దారుని కలిసిన టిడిపి నాయకులు

తహశీల్దారును సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండల తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన టీవీ సుబ్రహ్మణ్యం ను టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు పరమ శివం (బాపు) నేతృత్వంలో టిడిపి నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అనుగుణంగా ప్రజలకు సమస్యలను అమ్యుందుకు తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దారును కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ చట్ట పరిధిలో ప్రజలకు సులభంగా పనులు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, వీఆర్వోల ద్వారా త్వరిత గతిన పనులు పూర్తి చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓజిలి : ఓజిలి మండల నూతన తహశీల్దార్ పద్మావతి ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టిడిపి మండల సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్ రెడ్డి మంగళవారం తహశీల్దార్‌ను పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఫణీంద్ర రెడ్డి, ఈశ్వర్ రాజు ,నన్నూరు శ్రీనివాసులు, దాసరి నిరంజన్ ,కమలాకర్ బాబు చంద్రశేఖర్ రెడ్డి , ఖలీల్ భాషా, ఎల్లు గురుమూర్తి ,అనిల్ రెడ్డి , మైలారి శీనయ్య కలిసి పూలమాలలు కప్పి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తహశీల్దార్ తెలిపారు.

ఎంపిడివోని కలిసిన డిఈ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఎంపిడివో సాయి లహరిని గృహ నిర్మాణ సంస్థ డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ అసిస్టెంట్, ఇంజనీర్ సుబ్రహ్మణ్యం మంగళవారం కలిసి గృహ నిర్మాణాల సమాచారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 950 గృహాలుమంజూరు కాగా వాటిలో 655 గృహాలు పూర్తి అయ్యాయని, నలుగు దశల్లో ఉన్నాయని వివరించారు. వాటిని కూడా బిల్లుల సకాలంలో చెల్లించి లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించి పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని 14 సచివాలయాల్లో పూర్తయిన ఇళ్ల నిర్మాణ వివరాలు వివరించారు. లబ్ధిదారుల గృహ నిర్మాణం చేపట్టకపోవడంతో వాటిని ఈ ప్రభుత్వం బడ్జెట్ పెంచి ఇస్తుందనడంతో లబ్ధిదారులు గృహాలు పూర్తి చేస్తామని చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్ దయాకర్ పాల్గొన్నారు.

'స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం'

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో స్థానిక శ్రీ ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 16, 17, 18 వ తేదీల్లో అందించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయమని ఎస్ఐ వెంకటమోహనకృష్ణ ప్రశంసించారు. అర్జునుడు తపస్సుకి చుట్టూ స్కౌట్స్ అండ్ గైడ్స్ బందోబస్తు చేయడం, రెండో రోజు రథోత్సవానికి ఇరువైపులా భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తూ ఎలాంటి అవాంఛనీయ, తోపులాట లేకుండా చూడటం, మూడో రోజు అగ్నిగుండ ప్రవేశం, అందు కూర్చొనిన స్థానం మార్గంలో పంపించడం, శ్మశ్రూపాలను అందించడం వంటి విశిష్ట సేవలను అందించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ ను ప్రత్యేక అభినందనలు తెలిపారు స్కౌట్ అండ్ గైడ్స్ తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ స్కౌట్స్ ఏ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - వెంకటగిరి రూరల్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను వెంకటగిరి దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో నవజీవన్ సహదేవయ్య అధ్యక్షతన మంగళవారం ఇంగిలాల రామచంద్రయ్య ఆవిష్కరించారు. శిలాఫలకాన్ని స్థానిక ఐదవ వార్డ్ కౌన్సిలర్ నామ శేఖర్, వైస్ ఛైర్మన్ చాకలి బాలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా బహుజనులు పురవీధుల్లో బైక్ ర్యాలీ ఎంతో అద్భుతంగా పట్టణ ప్రజలను చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నాగిశెట్టి ధర్మయ్య మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు హక్కులను కల్పించిన మహోన్నత వ్యక్తి బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య ప్రముఖ న్యాయవాది సీనియర్ అంబేద్కర్ రిస్ట్ నెల్లూరు అంబేద్కర్, అంబేద్కర్ ఆర్మీ అధ్యక్షులు గోపి,దంపిల్ల రామకృష్ణ, పంజాల ధనంజయ, ఏ డి పి ఎస్ గోపాల్, ఉదయ భాస్కర్, వెంకట్రావు, శ్రీనివాసులు, యానాదుల నాయకులు అడివయ్య, వంశీకృష్ణ దళిత బహుజన ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తిరుపతి పట్టణంలోని రుయా హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షుడు , వాకాడు మండలం యూనిట్ ఛైర్మన్ రైతు రమణయ్యను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మంగళవారం పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితుల పై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. అనంతరం వర్ధమాన చిల్డ్రన్ ఆసుపత్రిలో టీడీపీ కార్యకర్త మని స్వామి కుమారుడు గుండె ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్నారు. వారిని ఎమ్మెల్యే పరామర్శించి ,ఆరోగ్య స్థితి గతుల పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి బాబు, జనార్దన్ పాల్గొన్నారు.

చెత్త సేకరణ, సంపదపై అవగాహన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చెత్త సేకరణ, సంపదపై మూడు రోజుల శిక్షణను గ్రామ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఎంపిటి సుధారాణి, ఈఓపిఆర్‌డి మాధురి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లును నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి నోచుకోక ఇబ్బందులకు గురి అవుతున్నారని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో రోడ్డు డ్రైనేజ్ కాలువలు, తాగునీటి సమస్యలు, పుత్తూరు బాలికల పాఠశాలలో తాగునీటి, మరుగుదొడ్లు, గేట్ పుత్తూరు ఎస్టీ గురుకుల పాఠశాలలో అదనపు గదులు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం అనుమతి తీసుకుని పరిష్కరిస్తామని తెలిపారు.

పట్టణ వాసులకు తప్పని ట్రాఫిక్ ఇక్కట్లు

- ఇరుకు రోడ్లు, స్తంభిస్తున్న ట్రాఫిక్
- వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - సత్యవేడు: శ్రీ సిటీ పారిశ్రామికవాడ దినదినాభివృద్ధి చెందుతోంది. కార్మికులు, ఉద్యోగుల చేరికతో సత్యవేడు పట్టణంలో రోజురోజుకూ జనాభా విస్తరిస్తోంది. అందుకు అనుగుణంగా ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థకు గురవుతున్నారు. రోడ్లను విస్తరించకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహన చోదకులు సతమతమవుతున్నారు. ప్రత్యేక బైపాస్ రోడ్డు, రోడ్ల విస్తరణ చేపట్టి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజాప్రతినిధులు చెప్పిన మాట గాలి మాటగానే మిగిలిందని ప్రజలు వాపోతున్నారు. శ్రీకాళహస్తి, తడ, శ్రీసిటీ, చెన్నై, సూళ్లూరుపేట షార్ వైపుగా వెళ్లే వాహనాలు, ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల వంటి భారీ వాహనాలు గోడ గడియారం మూడు రోడ్ల కూడలి వద్ద నిలిచిపోవడంతో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. మరోవైపు రోడ్లు అధ్వానంగా వుండడంతో వాహనాల రాకపోకల కారణంగా దుమ్ము ధూళి దుకాణాల్లోకి చేరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేతాజీ, గాంధీ రోడ్డు వద్ద ఇరుకు రోడ్ల కారణంగా దుకాణదారులకు, పాదచారులకు, విద్యార్థులకు, వాహన చోదకులకు నిత్యం ఇక్కట్లు తప్పడం లేదు. ఇటీవల స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు వద్ద ట్రాఫిక్ కారణంగా టిప్పర్ ఢీకొనడంతో మహిళ మృతి చెందింది. దీన్ని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వ అధికారులు పట్టణంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి రోడ్ల విస్తరణ, ప్రత్యేక బైపాస్ నిర్మాణాలు చేపట్టి ట్రాఫిక్ సమస్యలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బి జేఈ ఇజ్రాయిల్ని వివరణ కోరగా గతంలో బైపాస్ నిర్మాణం, రోడ్ల విస్తరణ కోసం రూట్ మ్యాప్, అంచనాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి పంపామని అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపడతామని తెలిపారు.

టాఫిక్ స్తంభించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహన చోదకులు

వైద్యుల ఆందోళనకు మద్దతు

తిరుపతిలో

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: కలకత్తా ఘటనలో డాక్టరుపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌లో డాక్టర్లు మంగళవారం చేపట్టిన నిరసనకు మద్దతుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లకు రక్షణ కోసం, వైద్యులపై దాడులు అరికట్టేందుకు సెంట్రల్ ప్రొడక్షన్ యాక్టర్ ను అమలులోకి తీసుకురావాలని వైద్యులు చేస్తున్న నిరసన న్యాయ సమ్మతమేనన్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం సైతం విన్నవించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, జనసేన ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజా రెడ్డి, జనసేన లీగల్ సెల్ శ్యామల, డాక్టర్ ధీరజ్, డాక్టర్ అనిల్, డాక్టర్ ప్రశాంత్, వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: కలకత్తా జూనియర్ డాక్టర్ ఘటనలో దోషులకు బహిరంగ ఉరే సరి అని జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చుఆర్జి కోటా వినుత అన్నారు. కలకత్తా మెడికో విద్యార్థినిపై అత్యాచారం, హత్యను నిరసిస్తూ నిందితులను వెంటనే పట్టుకుని శిక్షించాలంటూ మంగళవారం సుమారు 300 మంది వీర మహిళల ఆధ్వర్యంలో 100 మీటర్ల నల్ల వస్త్రంతో పట్టణ నాలుగు మాడవీధుల్లో భారీ నిరసన, ర్యాలీ నిర్వహించారు. మరోసారి కలకత్తాలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం సత్వరమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై అఘాయిత్యాలు రోజరోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో బహిరంగంగా శిక్షలు అమలు చేయకుంటే అదే తరహా ఘటనలు పునరావృతం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు గాయత్రి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, శారద, కవిత పాల్గొన్నారు.

గూడూరు టౌన్ :జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనలో నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని గూడూరు రైల్వే స్టేషన్ నుండి కూరగాయల మార్కెట్ వరకు పిడిఎస్‌యు ఆధ్వర్యంలో 200 మంది నర్సింగ్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు గూడూరు డివిజన్ ఇన్‌ఛార్జి చరణ్ , ప్రసాద్, పట్టణ నాయకులు వెంకటేశ్వర్లు, నాగూర్ , హరి ప్రసాద్ పాల్గొన్నారు.

దోమల వ్యాప్తిపై అప్రమత్తంగా వుండాలి

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: దోమల వ్యాప్తిపై అప్రమత్తంగా వుండాలని వైద్యాధికారులు పేర్కొన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దివాకర్ , ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశులు కొత్తపాలెంలో ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు దోమలపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని, వర్షపు నీరు నిలవకుండా చేసుకోవాలని, ఇంటి చుట్టూ ప్లాస్టిక్ కప్పులు, టెంకాయ చిప్పలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్ : మలేరియా నివారణ మన బాధ్యతగా భావించాలని స్థానిక వైద్యాధికారి ప్రమీల పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మలేరియా నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరం, చలితో కూడిన జ్వరం, తలనొప్పి ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు లిఖిత, లియోని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: దోమల వల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని, వాటిని నియంత్రించడానికి అప్రమత్తంగా ఉండాలని తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి లిఖిత్‌కుమార్ అన్నారు. మంగళవారం దోమల నివారణా దినోత్సవం పురస్కరించుకొని దిగువ సాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మురుగు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమ తెరలు, దోమల నివారణ మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ఇందిరమ్మ, ఆశా వర్కర్ దుర్గ, ఉపాధ్యాయులు బాలసుబ్రహ్మణ్యం, జ్యోతి పాల్గొన్నారు.

సత్యవేడు: సత్యవేడు మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల బాలురు ఆవరణలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికలు గురుకుల పాఠశాలలో మంగళవారం దోమల నివారణ దినోత్సవం దినోత్సవం ఆంధ్రప్రదేశ్ కుటుంబ ఆరోగ్య , సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, ఎంపీహెఈఓ సుబ్రహ్మణ్యం, గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రసన్న, ఏఎన్ఎం నర్సలైన మేరీ, రోస్లి, ఎంఎల్ హెచ్‌వోలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రాజ దండం స్థానంలో రాజ్యాంగాన్ని ప్రతిష్టించే వరకు ఉద్యమం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: పార్లమెంటులో ఏర్పాటు చేసిన రాజదండం స్థానంలో రాజ్యాంగాన్ని ప్రతిష్టించే వరకు ఉద్యమిస్తామని వక్తలు ఉద్ఘాటించారు. ఏఐడిఆర్ ఎమ్ జాతీయ సమితి సమావేశాల సందర్భంగా భారత పార్లమెంటులో రాజ దండం స్థానంలో రాజ్యాంగం ప్రతిష్టించాలి అనే అంశంపై జరిగిన సెమినార్ మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. స్థానిక గంధమనేని శివయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, పూర్వ ప్రిన్సిపాల్ కెవి మురళీధర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యంత దృఢమైందని అలాంటి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి కుటిల ప్రయత్నం చేస్తోందని అందులో భాగమే భారత పార్లమెంటులో రాజ దండం ప్రతిష్టించిందన్నారు. భారత రాజ్యాంగాన్ని అనేక మార్లు సవరణ చేసి తనకు అనుకూలంగా పాలక ప్రభుత్వాలు మలుచుకుంటున్నాయని ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాస్వామ్య స్థానంలో రాచరిక వ్యవస్థకు పునాది వేయాలని చూస్తున్నారని ఇది యావత్ దేశ ప్రజానీకం గమనిస్తున్నా బిజెపి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

ఎఐడిఆర్ఎం సదస్సులో వక్తల ఉద్ఘాటన

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమి పోరాడుతుందని కాంగ్రెస్ నాయకులు మాగంటి గోపాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళిలు అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జులు ఓబులేసు మాట్లాడుతూ ప్రభుత్వ రంగాలను ధ్వంసం చేస్తూ ఆదానీ, అంబానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ కబంధ హస్తాలలో దేశాన్ని తాకట్టు పెట్టారని మహిళ, కార్మిక, కర్షక యావత్ ప్రజానికం కుల మత కల్లోలంలో కొట్టుమిట్లాడుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ చోద్యం చూస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జై ప్రభాకర్ కరవది సుబ్బారావు, డి హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు, జిల్లా నాయకులు జె రామచంద్రయ్య, బొడ్డు నాగభూషణం, చిన్నం కాళయ్య, డా.ఆర్.బలరామ్, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చిన్నం పెంచలయ్య బృందం అభ్యుదయ గేయాలు ఆలపించారు. ఎస్.గుర్రప్ప, జింక నాగరాజు, తులసిరాజన్, డి మహేష్, ఎం. శివకుమార్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో లోపాలు లేకుండా పనిచేయాలి

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- ఇద్దరు టిఏలు, నలుగురు ఎఫ్‌ఏలపై వేటు
- డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్

మాట్లాడుతున్న డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఉపాధి హామీ పనుల్లో సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగా పని చేయాలని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీలో భాగంగా ఆయన పలు శాఖల్లో పూర్తి చేసిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక తనిఖీ ద్వారా ఉపాధి హామీలో గతంలో చోటు చేసుకున్న లోపాలను సమీక్షించామన్నారు. చిన్నపాటి లోపాలు తమ దృష్టికి వచ్చాయని, ఆ లోపాలను సరిదిద్దుకునేలా సక్రమంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు టిఏలు, నలుగురు ఎఫ్ఏ లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గూడూరు మండల పరిధిలోని 19 పంచాయతీల్లో సుమారు 7 కోట్ల రూపాయలు పనులు జరిగాయని, పనుల్లో కొంత అవకతవకలు చోటుచేసుకున్నాయని గుర్తించామన్నారు. 6 లక్షల 75 వేల రూపాయలను రికవరీ చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఈ పథకం అమలులో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వరరావు, డిఎల్‌పివో వెంకట రమణ , ఏపివో పెంచలయ్య పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నిరోధకచట్టం కోసం పోరాడాలి: జెవివి

ప్రజాశక్తి- రేణిగుంట: మూఢనమ్మకాల నిరోధక చట్టం కోసం పోరాడాలి జెవివి నాయకులు పేర్కొన్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రేణిగుంట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో శాస్త్రీయ పద్ధతులపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెవివి మండల కార్యదర్శి కుప్పస్వామి మాట్లాడుతూ ప్రముఖ మానవతావాది, మూఢనమ్మకాల నిర్మూలన కోసం సామాన్యులను చైతన్య పరిచిన, అంధ విశ్వాసాలపై పోరాడిన డాక్టర్ నరేంద్ర దభోల్కర్ 2013, ఆగస్టు 20వ తేదీ మతోన్మాదుల చేతిలో హత్యకు గురయ్యారని, ఆ మహనీయుడి ఆశయానికి అణుగుణంగా సైంటిఫిక్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఓ వెంకటరమణ మాట్లాడుతూ సమాజంలోని మూఢ నమ్మకాలు మూఢ విశ్వాసాలు, అశాస్త్రీయ భావనలు పెరిగి ప్రజాస్వామ్యం, లౌకికతత్వం దాడికి గురవుతున్నాయని ఈ నేపథ్యంలో సమాజం నుండి మూఢ నమ్మకాలను దూరం చేసి శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు నినదించాల్సిన అవసరం వుందన్నారు. సైన్స్ ఉద్యమ ఆందోళనల ఫలితంగా కర్ణాటక, మహారాష్ట్ర లాంటి కొన్ని రాష్ట్రాలలో మూఢ నమ్మకాల నిరోధక చట్టం అమలులో వుందన్నారు. మన రాష్ట్రంలో మూఢనమ్మకాలు చాలా పెద్ద ఎత్తున వ్యాపిస్తున్నాయని, ప్రజా, సైన్స్ సంఘాలు, అభ్యుదయ సంఘాలు కలిసి మూఢనమ్మకాల నిరోధక చట్టం సాధన కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ , తిరుపతి అధ్యక్షుడు నడ్డి నారాయణ , నెల్లూరు ముని లక్ష్మి ప్రిన్సిపాల్ హరిబాబు, ఉపాధ్యాయుడు బాలాజీ ప్రసంగించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

'అన్ బిన్ సువండుగల్' సేవలకు గుర్తింపు

ప్రజాశక్తి -కోట : కోట మండలం విద్యానగర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ హోమియో వైద్యశాల కాంపౌండర్ భూపతి పోలయ్య కుమారుడు భూపతి మోహన్ సాయి 2021 లో స్థాపించి అన్ బిన్ సువండుగల్ సంస్థలో స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. తమిళనాడు పోలీసు అదనపు కమిషనర్ నుండి డైరెక్టర్ భూపతి మోహన్ సాయి సంస్థ నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం చెన్నై వేపిరి లోని పోలీసు కమిషనరేట్ జరిగిన కవాల్ కారాంగల్ 3వ వార్షికోత్సవంలో కావల్ కారాంగల్ అనుబంధ సంస్థలో ఒకటి అయిన "అన్ బిన్ సువండుగల్ సంస్థ" స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు గుర్తించి, ఆ సంస్థ ఫౌండర్, డైరెక్టర్ కు తమిళనాడు పోలీసు అదనపు కమిషనర్, అతుల్య కంపెనీ సీఈఓ శ్రీనివాసన్, కంపెనీ కో సీఈఓ కావ్య చేతులు మీదగా ప్రశంసా పత్రాలు, కిట్‌లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ బిన్ సువండుగల్ సంస్థ చైర్మన్ శ్యామలా కుమారన్,సంస్థ డైరెక్టర్ మోహన్ సాయి , కావల్ కారాంగల్ అధికారులు,పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతిధులు పాల్గొన్నారు.

బాలుర వసతి హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలంలోని బాలుర హాస్టల్ ను తహశీల్దారు వై రమేష్ బాబు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ హాస్టల్లో వార్డెన్ తో కలిసి విద్యార్థులు రూములను పరిశీలించి ప్రతి రూము కూడా ప్రతిరోజు శుభ్రంగా ఉంచాలని కాంతి వంతమైన బల్బులు విద్యార్థి రూములో అమర్చాలని ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం కల్పించాలని అలాగే హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలకు వార్డునుగా కాక మంచి గురువుగా ఉదయం రాత్రి వేళలో చదువు అందించాలని వార్డులకి సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ ప్రియాంక విద్యార్థులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణపై కఠిన చర్యలు

డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో

పజాశక్తి-శ్రీకాళహస్తి: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మృదుల వాణి హెచ్చరించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేనన్నారు. ఆడపిల్లల పట్ల వివక్షత ఉండ కూడదు అని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్ట ను కటినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చని అని అన్నారు. జిల్లాలో ప్రతి నెల అన్ని స్కానింగ్ కేంద్రాలను డాక్టర్లు తనిఖీలు నిర్వహించాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లో రిజిస్ట్రేషన్, రెన్యువల్ ఇతర మోడీఫికేషన్ దరఖాస్తులను ఆన్లైన్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ మార్చాలన్న వ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ చట్టమను అతిక్రమించిన వారికి రూ.50 వేలు జమానాతో బాటు 3 సంవత్సరాల కఠినమైన శిక్ష లు ఉంటాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం తెలిసినవారు 102,104 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలపవచ్చన్నారు.

దాతలకు గదుల కేటాయింపు రద్దు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు భక్తుల సౌకర్యార్థం టిటిడిలోని వివిధ ట్రస్టులకు, పథకాలకు విరాళాలు అందించిన దాతలకు కేటాయించే గదులను టిటిడి రద్దు చేసింది. అక్టోబరు 4న ధ్వజారోహణం, అక్టోబర్ 12న చక్రస్నానం జరిగే రోజుల్లో మినహా మిగతా రోజులలో దాతలను దర్శనానికి అనుమతిస్తారు. దాతలు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరారు.

జిల్లా హోంగార్డుల సంక్షేమానికి పెద్దపీట: ఎస్‌పి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : జిల్లాలోని హోంగార్డుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏడుగురు హోంగార్డులు ఇటివల అనారోగ్య కారణాలతో వైద్య ఖర్చుల నిమిత్తం పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.4,999 రూపాయలు చొప్పున జిల్లా హోంగార్డు వెల్ఫేర్ ఫండ్ నుంచి మంజూరు చేసి, రూ.34,993లు ల చెక్కులను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనునిత్యం కింది స్థాయిలో విధులు నిర్వర్తించే హోంగార్డుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేసేందుకు ముందు ఉంటానని హోంగార్డులకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, హోంగార్డ్స్ డిఎస్పి చిరంజీవి, హోంగార్డ్స్ ఆర్ఐ పోతల రాజు, హెడ్ కానిస్టేబుల్ ప్రేమానంద, హెచ్1 క్లర్క్ అనుదీప్, హోంగార్డులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి -దొరవారిసత్రం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారం తో నవజీవన్ ఆర్గనైజేషన్ –సి.సి– టి.ఐ ప్రాజెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో 'మీకు తెలుసా' కార్యక్రమం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ మంగళవారం దొరవారిసత్రం మండలం లోని అక్కరపాక గ్రామంలో నిర్వహించారు. ఈ ర్యాలీ హెచ్ఐవి వ్యతిరేక నినాదాలతో సాగింది. ఈ ర్యాలీలో 65 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో,ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె.బాలాజి , ఆశా వర్కర్లు, ఇతరులు పాలొన్నారు.

ఘనంగా శుభగిరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చెర్లోపల్లికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ , బిఎస్ జి కన్స్ట్రక్షన్స్ అధినేత బొల్లినేని శుభగిరి జన్మదిన వేడుకలు చెర్లోపల్లిలో ఆయన అభిమానులు, సన్నిహితులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో గడుపుతూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. తన సతీమణి చెర్లోపల్లి సర్పంచ్ సుభాషిని ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎంతోమంది నిరుపేదలకు సైతం సాయి సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు, చంద్రగిరి మాజీ ఎంపీటీసీ నాయకులు గౌస్ బాషా, రమేష్ నాయుడు, టిటిడి కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, శివశంకర్ రెడ్డి, మారుతి నాయుడు, బిఎస్‌జి కన్స్ట్రక్షన్ సిబ్బంది, స్నేహితులు పాల్గొన్నారు.

మాతమ్మకు మొక్కుబడి చెల్లింపు

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: మండలంలోని నెరబైలు పంచాయతీ చింతకాయల హరిజనవాడ కి చెందిన సావిత్రమ్మ 2024 ఎన్నికలలో రాష్ట్రంలో మరియు చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి అధికారంలోకి రావాలని మొక్కుకుంది . మొక్కుకున్న సావిత్రమ్మ సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి ఆధ్వర్యంలో మొక్కుబడి చెల్లించుకున్నారు.మాతమ్మకు ప్రత్యేక పూజలు చేయించి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకున్నారు.

వైభవంగా ద్రౌపదీ కళ్యాణం

ప్రజాశక్తి - రామచంద్రాపురం: మండలంలోని సి రామాపురం గ్రామంలో ద్రౌపదీ సమేత ధర్మ రాజుల స్వామి మహా భారత ఉత్సవాలలో సందర్భంగా మంగళవారం ద్రౌపదీ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం కార్యక్రమానికి ఉభయ దాతలుగా ఎగువ రామాపురం గ్రామానికి చెందిన కొట్టే నరసింహారెడ్డి, తేజోవతి దంపతులు వ్యవహరించారు. రాత్రి 7:30 గంటలకు ద్రౌపదీ సమేత పాండవుల ఉత్సవ విగ్రహాలను కళ్యాణ వేదికపై అధిష్టింప జేసి పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ ద్రౌపదీ కళ్యాణాన్ని శాస్త్ర యోక్తంగా నిర్వహిం చారు. రాత్రి 8:30 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ ఉత్సవంలో రాష్ట్ర టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి దంపతులు, కె రామిరెడ్డి, ధనుంజయ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, భక్తులు మహిళలు విశేషంగా పాల్గొన్నారు.

IN THE COURT OF THE III[rd] ADDITIONAL JUNIOUR CIVIL JUDGE;TIRUPATI

O.S. No. 1392 / 2022

Canara Bank, (Sydicate Bank) Main Branch-II, rep by its Chief Manager ...Plaintiff

V/s

S.Sujatha ...Defendant

SUIT SUMMONS TO DEFENDANT

S.Sujatha W/o Ramachandra Babu, R/o Flat No.5, Block No.26, First Floor, Indiramma Indlu, Daminedu Village, Tiruchanoor post, Tirupati rural Mandal, Presently, residing at D.No.19-7-88/S/6, R.C.Road, Tirupati and District.

The Plaintiff filed the suit for recovery of amount Rs.4,56,244.00 against You (The Defendant). The above case is posted to 12.09.2024 at 10.30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through advocate otherwise the matter will be decided on the records availble in the case.

Date of Hearing: 12.09.2024

G.MADHUSUDHANA REDDY
Advocates for Plaintiff, Tirupati
Cell: 09440934263

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI
O.E.P.No.23 OF 2023
O.S.NO. 243 OF 2014

Between:
P. Prabhakar Reddy ...**Decree Holder**
And:
P. Lakshmamma & 3 others ....**Judgment Debtors**

NOTICE UNDER ORDER XXI RULE 22 OF CPC TO THE JUDGMENT DEBTORS 3 AND 4

1. J.D. No. 3: P. Sivakumar Reddy, S/o. Late P. Raghava Reddy, D.No. 19-6-18/C, STV Nagar, Tirupati town, Tirupati Urban mandal, Tirupati district.
2. J.D. No. 4: K. Geetha, S/o. K. Kumaraswamy Reddy, D/o. Late P. Raghava Reddy, D.No. 19-45-89-768, STV Nagar, Tirupati town, Tirupati Urban mandal, Tirupati district.

Sir/Madam,
Please take notice that the Decree Holder herein instituted the above Execution Petition against both of you and others for sale of E.P schedule mentioned property to realize the E.P. amount. The Hon'ble Court ordered notice Under Order XXI Rule 22 of CPC to both of you. Hence both of you are hereby directed to appear before the above said court on 11-09-2024 at 10-30 A.M. either in person or through your pleader and file your objections, in default of your appearance on 11-09-2024 before the above said mentioned court the above Execution Petition will be heard and determined in your absence.
Hearing Date:On 11-09-2024 at 10-30 A.M.

T. BHANUSUNDAR, MBA., LLB.,
Advocate for the Decree Holder